...ర్, పడిగా మూరిబాబు, ...
...మార్తి మరో 3 మంది కార్యవర్గ సభ్యులతో జిల్లా కార్యవర్గాన్ని ...ర్వాటు చేశారు. జాతీయ వెటరన్ కమిటీ కన్వీనర్‌గా ...
...పంచాయర్ఫతీంద్ర ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

ఐ.పోలవరం / న్యూస్ విజన్ : నిత్యకల్యాణం పచ్చతోరణంలా విరాజిల్లుతున్న మురమళ్ళ శ్రీవీరభద్రస్వామి వారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి ఒక భక్తుడు లక్ష 116 రూపాయలను సోమవారం విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ వైదిక్ జనన భీమరాజు (బాబు) కు అందజేశారు. విరాళం ఇచ్చిన దాతను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగాభట్ల రామకృష్ణమూర్తి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కరణం శ్రీనివాసరాజు, ఎంట్రీయన్ కాలే మురళీకృష్ణ, పేటేటి శ్యామలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్స్ అందుకున్న 'సాయిరాం' విద్యార్థులు

ఐ.పోలవరం / న్యూస్ విజన్ : కోనసీమ చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెట్ట రాంజీ మెమోరియల్ స్టేట్ పెయింటింగ్ పోటీల్లో గుత్తెనదీవి సాయిరాం విద్యానికేతన్ నుంచి మద్దింశెట్టి సాయిప్రణీత, మెట్ట రాంజీ అవార్డు, గోల్డ్‌మెడల్, ప్రశంస పత్రాలను కోనసీమ చిత్రకళా పరిషత్ వ్యవస్థాపక కార్యదర్శి కొరసాల సీతారామస్వామి అందజేశారు. కోనసీమ చిత్రకళా పరిషత్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా పొట్టుపర్తి భువన పదాల నవ్య పదాల లిఖితలకు బాలచిత్రరత్న అవార్డులు అందుకున్నారు. అదనపు సబిష్ బెస్ట్ ఆర్ట్స్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మాగాపు సీతారత్నం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

27లోగా దరఖాస్తులు అందజేయాలి

అమలాపురం / న్యూస్ విజన్ : సమగ్ర శిక్ష అభియాన్ సేవాపథకం ద్వారా డిసెంబర్ 2016 నాటికి 21సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపువారై ఉండాలని, నిర్దేశించబడిన ప్రదేశంలో మండల రిసోర్స్ కేంద్రాలలో నివాస ధృవపత్రం పొందారని, అర్హులైన దరఖాస్తుదారులకు సెలక్షన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి బదతాయని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత దరఖాస్తులను సంబంధిత ప్రాజెక్ట కార్యాలయం మంది పొంది పూర్తిస్థాయిలో పూర్తిచేసిన వాటిని ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు.

కాకినాడ/న్యూస్‌విజన్ : పెట్రోలియం ఇంజనీరింగ్ మరియు పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ (ఏజెక్‌పిసిఇ) విభాగం ఆధ్వర్యంలో పెట్రోటెక్ నూతన ఛాప్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి పెట్రోటెక్ స్టూడెంట్ ఛాప్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి న్యూఢిల్లీ పెట్రోటెక్ సొసైటీ సెక్రటరీ శ్రీమతి జతిందర్ పీటర్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి ఉపకులపతి మరియు రెక్టార్ ప్రొ.టి.ప్రభాకరరావు, రిజిస్ట్రార్ ప్రొ.జి ఆర్.ప్రసాదరాజు, యుసిఇకె ప్రిన్సిపాల్ డా.వి.రామచంద్రరాజు విచ్చేశారు. ఏజెపిసిఇ విభాగాధిపతి ప్రొ.ఎల్.నివేదబాబు అధ్యక్షత వహించి సభకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంయుక్తంగా ఆఫ్ డెవలప్‌మెంట్ ప్రొసెస్ టెక్నాలజీస్ అను అంశంపై రెండు రోజుల పాటు చర్చాగోష్టి మరియు అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని ప్రోగ్రాం డైరెక్టర్‌లు ప్రొ.కె.వి.రావు మరియు పివిఎన్.రావు ముఖ్య నలహాదారులుగా వ్యవహరిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆవిష్కరణలు, సృజనాత్మకత, సమస్యా ... సాధించలేనిది ఏదీ లేదన్నారు, ముఖ్యంగా విద్యార్థినులకు చమురు, పట్టి కర్మాగారాలలో ఏలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, కానీ యువకులు మాత్రమే ప్రవేశించే ఈ విభాగంలో ప్రస్తుతం యువతులు కూడా చాకి ఛీటుగా పోటీనివ్వగలుగు తున్నారని, ఇది ఒక విప్లవాత్మకమైన అహ్వానించదగ్గ మార్పు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె పెట్రోటెక్ పతాకాన్ని ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.టి.ప్రభాకరరావుకు అందజేసి 11వ పెట్రోటెక్ ఛాప్టర్‌ను ప్రారంభించారు. పెట్రోటెక్ ఛాప్టర్ ప్రక్రియల ద్వారా విద్యా సంస్థలకు, పరిశ్రమలకు మధ్యనున్న అంతర్యాన్ని నివారించ వచ్చునని మరియు విద్యార్థులకు ప్రయోగ పద్ధతులలో విజ్ఞానాన్ని అందించి పరిశోధనపై జిజ్ఞాసను కలిగించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీవిపి ప్రొ.కె.పద్మరాజు, పెట్రోటెక్ ప్రతినిధి శ్రీమతి సుమన్ గుప్తా, పెట్రోకెమికల్ శాస్త్రవేత్తలు, సీనియర్ ప్రొఫెసర్ డా.కె.సత్యప్రసాద్, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం సాయిశాంతి జ్యోతి ర్యాలీలు

రాజమహేంద్రవరం కల్చరల్, న్యూస్‌విజన్: అమెరికాలోని అట్లాంటలో 2011లో యూనివర్సల్ ఆసోసియేషన్ ఏర్పాటు చేసినని డాక్టర్ సుంకర రంగారావు తెలిపారు. ఉనంధర్భంగా ఆయన 'న్యూస్‌విజన్'తో మాట్లాడారు. తాను ఈ సంస్థకు పొందింగ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నానన్నారు. ఈ ఆసోసియేషన్ ద్వారా నిర్వహిస్తున్న ప్రపంచ శాంతిసాయి జ్యోతి ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని పర్యం పహిస్తున్నానని చెప్పారు. పిఠిడి, రాజమహేంద్రవరం, హైదరాబాద్, హరిద్వార్, బిరంగాబాద్ దేశంలోని తదితర ప్రాంతాల్లో ప్రపంచ శాంతి కోసం సాయిశాంతి జ్యోతి ర్యాలీలు నిర్వహించామన్నారు. జనవరి 19న రాజమహేంద్రవరంలో శాంతిసాయిజ్యోతి ర్యాలీ నిర్వహించామని, ఈర్యాలీని సిటి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, నగర మేయర్ పంతం రజనీశేషసాయి ప్రారంభించారని, ఇటువంటి ర్యాలీలు చేయడం ముదావహమని, తాను చేస్తున్న సేవలను వారు అభినందించారని రంగారావు తెలిపారు. ఆసోసియేషన్ కార్యదర్శిగా ఎ.కరుణాకరరెడ్డి (అట్లాంట), కోశాధికారిగా జెవివిరి (ఓనర్ ఆఫ్ హలిబే ఇన్ ఎక్స్(సెన్) వ్యవహరిస్తున్నారన్నారు. అట్లాంటలోని సాయిదెంపుల్‌కు తన వతీమణి సుంకర గీతాంగరావు అధ్యక్షురాలుగా ఉన్నారన్నారు. 2018 జూన్, జూలై నుర్యగ్రహణాలకాలాని ప్రపంచ శాంతి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసదస్సులో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని వివిధరంగ కృషి చేస్తున్నారు. ప్రపంచంలో శాంతి ఏర్పాటుకు సాయిశాంతి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. ఈ యూనివర్సల్ అసోసియేషన్‌కు కాబోయే అధ్యక్షులు అట్లాంటావాసి ఎ.కరుణాకరరెడ్డి వ్యవహరిస్తారన్నారు. ఈఅసోసియేషన్ ద్వారా తాను చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు ప్రదానం చేశారన్నారు. ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి ఆధ్యాత్మిక రత్న అనే బిరుదుతో సత్కరించారన్నారు. ఈవిధంగా పలు విశిష్ట అవార్డులు తనే సేవలకు గుర్తింపుగా వచ్చాయని డాక్టర్ సుంకర రంగారావు చెప్పారు.

రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

పెద్దాపురం/న్యూస్‌విజన్ : రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు రైతు శ్రేయస్సే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని, వ్యవసాయ కాశామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం స్థానిక పాండవుల మెట్ట వద్ద రూ.కోటి 23 లక్షల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డు నిర్మాణానికి రూ.63 లక్షలతో నిర్మించనున్న రైతుబజార్ నిర్మాణానికి ఉపముఖ్య మంత్రి నిమ్మకాయల చినరాజప్ప కలిసి ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం మార్కెట్ కమిటి చైరన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి), అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పుల్లారావు మాట్లాడుతూ గత పదేళ్ళలో జరగని అభివృద్ధి రాష్ట్రంలో 18 నెలల్లో జరిగిందన్నారు. 44 రకాల రోగాలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు, వైద్యం, విమిత్తం ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ పథకం పగర్భుదీగా నిర్మించబడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా వినియోగింపబడుతున్నాయన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు పాలనతీరును చూసి తమ రాష్ట్రాలలో అటువంటి విధానాలు అమలు చేసేందుకు పరిశీలన జరుపుతున్నారన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి నిరంతరాయంగా కృషి చేస్తున్నారన్నారు. ఉపముఖ్య మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ దుంప పరిశోధన వ్యవసాయ శాఖ మంత్రి హోమీ ఇచ్చారన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ నామన రాంబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్. నత్యనారాయణ, ఆర్డీఓ వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాజా నూరిబాబుబాజు, ఎంపిపి చైర్మన్ ముత్యాల వీరభద్ర రావు, ఉద్యాన వన శాఖ పిడి టి.వి.సుబ్బా రావు, ఎడి శ్రీనివాస్, హెచ్.ఓ. సిరిల్, పాలకుర్తి శ్రీనివాస చార్యులు, సైన్ చైర్మన్ తులికి సత్యభాస్కరరావు, ఎస్.వి.ఎన్.అప్పల రాజు, ఎలిజెబెత్ నాని, ఎంపిపి గుడాల రమేష్, జడ్పీటిసి సుందరపల్లి శివనగారాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైరన్ బొడ్డు బంగారుబాబు, భూతిక రాజు, కమ్మిల సుబ్బారావు, కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా సమ్మేళనం

రాజమహేంద్రవరం సిటి/న్యూస్‌విజన్ : గైట్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా సమ్మేళనం ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక విద్యా ఆర్జెడి పరిధిలో ప్రతి ఏటా పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించే జిల్లాస్థాయి అంతర్ క్రీడా సమ్మేళనం కు ఈ ఏడాది గైట్ పాలిటెక్నిక్ కళాశాల ఆతిథ్యం ఇస్తున్నాయని గైట్ వ్యాయామ విద్యా విభాగం అధిపతి డాక్టర్ సి మంజేకరరావ్రీ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలోని బాల, బాలికలకు వేర్వురుగా క్రీడా సమ్మేళనం జరుగుతోందన్నారు. క్రీడా పోటీలు ఈ నెల 25వ తేదీ వరకు జరుగుతాయన్నారు. బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్‌తో పాటు అథ్లెటిక్స్‌లో కూడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలురుకు ఈ నెల 28వ తేదీ నుంచి క్రీడా సమ్మేళనం ప్రారంభమై 31వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోటీలకు హాజరైన క్రీడాకారులను గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శశికిరణ్‌వర్మ అభినందించారు. గైట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాము వ్యాయామ ఉపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో రోజు హిందీ నవ రచయితల శిబిరం

రాజమహేంద్రవరంసిటీ/న్యూస్‌విజన్ : రాజమండ్రి రూరల్ బొమ్మూరులోని శ్రీకింజరపు యర్రన్నాయుడు హిందీ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో నిర్వహించిన హిందీ నవ రచయితల కార్యశిబిరం 4వ రోజుకు చేరుకుంది. కేంద్రీయ హిందీ నిదేశాలయ అసిస్టెంట్ డైరెక్టర్ గాంధారి పంగతి అధ్యక్షత వహించగా ఆంధ్రా విశ్వ విద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ శేషారత్నం ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ శిబిరంలో హిందీ నాటక, ఏకాంకీ ఆలోచన, నిబంధ్ మొదలగు విషయాలపై విస్తృత చర్చ జరిగింది. అస్సాం, మహారాష్ట్ర, తెలంగాణ, ఒరిస్సా, కర్ణాటక, కేరళ మొదలగు రాష్ట్రాలు నుంచి వచ్చిన నవ రచయితల వారి వారి రచనలు పఠనం చేయగా శిబిర నిర్దేశకులు డాక్టర్ హెచ్ఎస్ఎం కామేశ్వరరావు, డాక్టర్ అజయ్ పట్నాయక్, డాక్టర్ రామచంద్రరాయ్, శిబిర కన్వీనర్ పి రామారావు తదితరులు వారి రచనలను విశ్లేషించి మార్గ నిర్దేశన చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎన్ మూర్తి, కళాశాల సిబ్బందితో పాటు 120 మంది నవ రచయితలు పాల్గొన్నారు.